ప్రజాశక్తి
గురువారం 9 మే 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

రోడ్ షోలో మోడీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్

రోడ్డు షోకు భారీగా జనాలు తరలింపు

వాహనంపై అవకాశంలేక కూటమి అభ్యర్థుల నిరుత్సాహం

నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి నగరంలో జరిగిన ప్రధాని మోడీ రోడ్ షోకు భారీగా జనాలను తరలించారు. టిడిపి, జనసేనతోపాటు బిజెపి నేతలు...జనాల తరలింపునకు శ్రమించారు. రోడ్డు షో సందర్భంగా ముందుగా అధికారులు నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ (మిగతా 2లో)

మోడీ ప్రసంగాలతో

దేశ సమైక్యతకు పెనుముప్పు

- గన్నవరం సభలో సీతారాం ఏచూరి

వార్త 4లో

దావాజీగూడెంలో జరిగిన సభలో అభివాదం చేస్తున్న సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు

నాలుగో దశ ఎన్నికలపై సమీక్ష

ప్రజాశక్తి-విజయవాడ : ఈ నెల 13న దేశవ్యాప్తంగా జరిగే నాలుగో దశ ఎన్నికలపై బుధవారం న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ సమీక్షించారు. ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, పరిశీలకులతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ నుంచి ఎన్నికల సాధారణ పరిశీలకులు మంజూ రాజ్‌పాల్, నరీందర్‌సింగ్ బాలిబీ ఎన్నికల వ్యయ పరిశీలకులు వి.జస్టిన్, సౌరభ్ శర్మ, మధన్ కుమార్.. అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈసీఐ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అనుసరించాల్సిన మార్గాలపై రాజీవ్ కుమార్ దిశానిర్దేశం చేశారు.

టిడిపి అభ్యర్థి వసంత అనుచరుడి ఇంట్లో

నోట్ల డంప్

కోటి రూపాయలు స్వాధీనం

ప్రజాశక్తి - భవానీపురం : ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండం గొల్లపూడిలో నోట్ల డంప్ దొరికింది. బిజెపి, జనసేన బలపరచిన టిడిపి మైలవరం అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ అనచరుడు అలూరు సురేష్ ఇంట్లో బుధవారం పోలీసులు భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. భవానీపురం సిఐ కృష్ణకు, మైలవరం ఎన్నికల అధికారులకు వచ్చిన సమాచారం మేరకు సోదాలు చేశారు. ఎన్నికల అధికారులు, పోలీసులు బుధవారం రాత్రి టిడిపి అభ్యర్థి కృష్ణప్రసాద్ అనుచరుడు ఆలరు సురేష్ ఇంట్లో సోదాలు చేశారు. పక్కా సమాచారంతో ఇంట్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు సోదాలు నిర్వహించి కోటి రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. నగదు మొత్తం ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది. తనిఖీల సమయంలో ఎన్నికల అధికారి వీడియో గ్రాఫర్ బయటే ఉన్నారు. దీంతో పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఈ సందర్భంగా మైలవరం ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి సుధా మీడియాతో మాట్లాడుతూ భవానీపురం పోలీసులు ఇచ్చిన సమాచారంతో సురేష్ ఇంట్లో సోదాలు చేశామని చెప్పారు. కోటి రూపాయాలు నగదు దొరికినట్లు వెల్లడించారు. నగదును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

నగదు స్వాధీనం చేసుకున్న ఎన్నికల అధికారులు, పోలీసులు

రాజధానిపై నోరు మెదపని మోడీ

నిరుత్సాహంలో అమరావతి ప్రాంత రైతులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికల ప్రచారం నిమిత్తం విజయవాడ వచ్చిన ప్రధాని మోడీ బుధవారం రాజధాని గురించి ఏమీ మాట్లాడకపోవడంతో అమరావతి రైతులు, ఈ ప్రాంత ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారు. సుదీర్ఘకాలం తరువాత బుధవారం విజయవాడ వచ్చిన ప్రధాని రోడ్‌షోలో పాల్గొన్నారు. కానీ రాజధాని ప్రాధాన్యత, అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగింపుపై ఆయన మాట్లాడతారని రైతులు ఆశపడ్డారు. కానీ ఎటువంటి ప్రకటన చేయకుండానే రైతులను నిరాశపరిచారు. 2015 అక్టోబరు 22న ప్రధాని నరేంద్ర మోడీ రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఆ తర్వాత ఈ అంశాన్ని పట్టించుకోలేదు. కనీసం తిరిగి పరిశీలన కూడా చేయలేదు. రాజధాని నిర్మాణం కోసం కేవలం రూ.1500 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారు. ఈ నిధులతో రాజధాని ఎలాపూర్తవుతుందో కూడా పరిశీలించలేదు. రాజధాని నిర్మాణం అంటే కేవలం ప్రభుత్వ భవనాలు కాదని, సంపద సృషించే కేంద్రమని అప్పట్లో టిడిపి అధినేత చంద్రబాబు చెబుతూ వచ్చారు. ఈనిధులతో కేవలం తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ భవనాలు మాత్రమే నిర్మించగలమని, నవనగరాల నిర్మాణంకోసం నిధులు ఇవ్వాలని కోరినా ఫలితంలేకుండా పోయింది. దీంతో ప్రైవేటు భాగస్వామ్యం వైపు అప్పటి ప్రభుత్వం దృష్టి సారించింది.

రాజధాని రైతులను ఊహల్లో తేలియాడించారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చింది. అదే ఏడాది డిసెంబరు 17న అసెంబ్లీలో సిఎం జగన్ మూడు రాజధానుల బిల్లు ప్రవేశపెట్టారు. దీంతో అమరావతి రైతులు ఆందోళన బాటపట్టారు. ఏకైక రాజధానిగా అమరావతి కొనసాగించాలని కోరుతూ రైతులు 1600 రోజులపాటు సుదీర్ఘకాలం ఉద్యమం నిర్వహించారు. రాష్ట్ర రాజధాని అంశంపై కేంద్రం ద్వంద్వ వైఖరి అవలంభిస్తూ వస్తోంది. గత నాలుగున్నర ఏళ్లుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం... ఓవైపు అమరావతిని అనుకూలమేనని చెబుతూ, మరోవైపు న్యాయస్థానాల్లో మాత్రం అందుకు భిన్నంగా అఫిడవిట్లు దాఖలు చేసింది. రాజధాని అంశం రాష్ట్ర ప్రభుత్వానిదేనని చెబుతూ వస్తోంది. ఈనేపథ్యంలో ఐదేళ్ల తర్వాత బిజెపితో టిడిపి పొత్తుపెట్టుకోవడంతో రాజధానిపై సానుకూలత వస్తుందని ఆశించారు. కానీ బుధవారం విజయవాడలో జరిగిన రోడ్ షోలో రాజధానిపై ఎటువంటి వ్యాఖ్యలూ చేయలేదు. దీంతో వారిలో తీవ్ర నిరుత్సాహం చోటుచేసుకుంది.

మొదటిపేజీ తరువాయి

రోడ్ షోకు భారీగా జనాల తరలింపు

స్టేడియం వద్ద నుండి బెంజిసర్కిల్ వరకు ప్రత్యేకంగా బారికేడ్లు ఏర్పాటుచేశారు. సాయంత్రం 6.30 గంటలకు సందర్శకులను రెండు మార్గాల గుండా నిలిపివేశారు. దీంతో స్థానికులు ఎక్కడివారు అక్కడే నిలిచిపోవాల్సి వచ్చింది. గన్నవరం ఎయిర్‌పోర్టు నుండి రాత్రి 6.55 గంటలకు ప్రదాని నగరానికి చేరుకున్నారు. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనంపై నుండి ప్రధాని రోడ్డు షో ప్రారంభమైంది.

ముగ్గురు నేతలే

ప్రత్యేక వాహనంపై ప్రధాని నరేంద్ర మోడీతో పాటు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాత్రమే ఉన్నారు. వాహనంపై నుండి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రాత్రి 8.05 గంటలకు బెంజిసర్కిల్ వద్దకు రోడ్డు షో చేరుకుంది. సుమారు గంట సేపు ఈ కార్యక్రమం జరిగింది. బెంజిసర్కిల్ వద్ద వాహనం దిగిన తర్వాత మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కొద్ది నిమిషాలు మాట్లాడుకున్నారు. అనంతరం ప్రధాని ప్రత్యేక కాన్వాయ్ ద్వారా గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడి నుండి వెళ్లిపోయారు. రోడ్డు షోలో అగ్రభాగం జన సైనికులే ఎక్కువ మంది కనిపించారు.

స్థానిక అభ్యర్థుల నిరుత్సాహం

రోడ్డు షోలో కూటమి అభ్యర్థులెవరూ అగ్రనేతల వాహనంపై లేరు. దీంతో అభ్యర్థులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. స్థానికంగా తమకు ప్రాధాన్యత ఉంటుందనే ఉద్దేశంతో అభ్యర్థులు ప్రజలను పెద్ద సంఖ్యలో తరలించారు. వాహనంపైకి ఎక్కే అవకాశం ఇవ్వకపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. వాహనం వెనుక నడచుకుంటూ రోడ్డు షోలో పాల్గొన్నారు.

ట్రాఫిక్ కష్టాలు

రోడ్డు షో సందర్భంగా ట్రాఫిక్‌ను మళ్లించారు. దీంతోపాటు ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటుచేయడంతో నగర వాసులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. నగరంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఎంజిరోడ్డు ప్రధాన మార్గంగా ఉంది. బస్టాండ్, రైల్వేస్టేషన్‌తో పాటు మార్కెట్, అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రులకు వెళ్లాలన్నా ఇదే ప్రధాన రహదారిగా ఉంది. ఇక్కడే రోడ్డు షో ఏర్పాటుచేయడంతో పాటు తీవ్ర ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. అయితే అధికారులు ముందుగానే ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నామని చెప్పినా, స్పష్టత లేకపోవడంతో బుధవారం మధ్యాహ్నం 2 నుండి రాత్రి 9 గంటల వరకు నగరవాసులు తీవ్ర అవస్థలు పడాల్సి వచ్చింది. బెంజిసర్కిల్ వద్ద నుండి ఐజిఎంసి స్టేడియం వరకు అంతర్గత రహదారుల నుండి ఎటువైపు వెళ్లాలన్నా అన్ని దారులు పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి మూసివేశారు. దీంతో ఎటు వెళ్లాలో తెలియక నగరవాసులు తలలు పట్టుకున్నారు. ఒక దశలో బయటకు ఎందుకు వచ్చామా అని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

నేడు యుటిఎఫ్ రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఏ.కష్ణ సుందరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాస రావు, ఏ.సుందరయ్య ఒక ప్రకటన లో తెలిపారు. నగరంలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఉదయం 9 గంటలకు రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 25 మంది ఉపాధ్యాయులు రక్తదానం చేసి రెడ్‌క్రాస్ సొసైటీ వారికి అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, ఎన్టీఆర్ జిల్లా విద్యా శాఖాధికారి యువి.సుబ్బారావు, శాసనమండలి పూర్వ సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నక్కా వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎన్.ప్రసాద్, రాష్ట్ర నాయకులు ఎస్‌పి.మనోహర్ కుమార్, కె.ఎ.ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు.

ANNECURE 47

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

1. Name and address of candidate: **CHIGURUPATI BABU RAO, S/o.Bala Nageswara Rao, R/o.D.No.77-16-8A, Municipal School Road, Santi Nagar, Prakash Nagar, Vijayawada Urban-520015.**

Name of political party: **Communist Party of India (Marxist)**

Name of Election : **Andhra Pradesh State Legislative Assembly**

*Name of Constituency: **80-Vijayawada Central.**

I, **CHIGURUPATI BABU RAO** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No.	Name of Court	Case No. and dated	Status of cases	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	III Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.14/2024	Investigation Pending	Sections 120B, 143, 153, 290, 506 r/w 149 IPC. Section7(1) of Criminal Law Amendment Act. Section 32 of Police Act. Participated in Anganwadi Agitation
2.	Principal Junior Civil Judge cum Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.85/2024	Summons	Sections 143, 188, 341, 290 r/w 149 of IPC. Section 30 of Police Act Staged Dharna
3.	III Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.5458/2023	Summons	Sections 341, 143, 188, 290 r/w 149 of IPC. Section 32 of Police Act. Staged Dharna
4.	I Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada.	Crime No.234/2023	Investigation	Section 151 of CrPC Preventive Arrest
5.	II Metropolitan Magistrate's Court, Vijayawada.	Crime No.224/2023	Investigation	Section 151 of CrPC Preventive Arrest
6.	III Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.5714/2023	Summons	Sections 143, 149, 188, 290 & 341 of IPC. Section 30 of Police Act. Staged Dharna
7.	Principal Junior Civil Judge cum Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.90/2024	Summons	Sections 341, 188, 290, 143 r/w 149 of IPC. Section 32 of AP Police Act. Staged Dharna
8.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.26/2023	Summons	Sections 143, 341, 283, 290, 188 r/w 149, 384 r/w 511 of IPC. Section 7(1) of Criminal Law Amendment Act. Staged Dharna, caused public nuisance and attempted to commit extortion
9.	Principal Junior Civil Judge cum Metropolitan Magistrate's Court, Vijayawada.	Crime No.323/2022	Investigation	Section 151 of CrPC Preventive Arrest
10.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.90/2024	Summons	Sections 143, 149, 290 & 341 of IPC. Staged Dharna demanding to take stringent action against the accused who committed rape against mentally disabled girl.
11.	II Additional Metropolitan Magistrate's Court, Vijayawada.	Crime No.577/2021	Investigation	Section 151 of CrPC Preventive Arrest
12.	Chief Metropolitan Magistrate's Court, Vijayawada.	Crime No.487/2021	Investigation	Section 151 of CrPC Preventive Arrest
13.	III Additional Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.885/2022	Summons	Sections 188, 269, 143 r/w 34 of IPC. Section 32 of Police Act. Staged Dharna demanding to solve Municipal Workers problems.
14.	Additional Junior Civil Judge's Court, Mangalagiri.	C.C.No.497/2021	Summons	Sections 353, 341, 143, 109 r/w 149 of IPC. Staged Dharna demanding to pay salary arrears to Panchayat Sanitation Workers of Amaravathi.
15.	I Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.298/2020	Investigation	Section 151 of CrPC Preventive Arrest
16.	II Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.5050/2019	Summons	Sections 341, 506, 186 r/w 34 of IPC. Staged Dharna demanding to pay salary arrears to the VMC Workers.
17	I Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.63/2018	Investigation	Section 151 of CrPC Preventive Arrest
18.	III Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.646/2017	Investigation	Section 151 of CrPC Preventive Arrest
19.	III Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.370/2027	Investigation	Section 151 of CrPC Preventive Arrest
20.	Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.536/2016	Investigation	Section 151 of CrPC Preventive Arrest
21.	III Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.108/2016	Investigation	Section 151 of CrPC Preventive Arrest
22.	II Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.978/2014	Investigation	Section 151 of CrPC Preventive Arrest
23.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.935/2013	Investigation	Section 151 of CrPC Preventive Arrest
24.	I Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.331/2013	Investigation	Section 151 of CrPC Preventive Arrest
25.	I Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.127/2013	Investigation	Section 151 of CrPC Preventive Arrest
26.	II Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.768/2012	Investigation	Section 151 of CrPC Preventive Arrest
27.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.599/2012	Investigation	Section 151 of CrPC Preventive Arrest
28.	I Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.372/2012	Investigation	Section 151 of CrPC Preventive Arrest
29.	III Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.274/2012	Investigation	Section 151 of CrPC Preventive Arrest
30.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.875/2011	Investigation	Section 151 of CrPC Preventive Arrest
31.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.847/2011	Investigation	Section 151 of CrPC Preventive Arrest
32.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.100/2011	Investigation	Section 151 of CrPC Preventive Arrest
33.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.36/2011	Investigation	Section 151 of CrPC Preventive Arrest
34.	II Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.632/2010	Investigation	Section 151 of CrPC Preventive Arrest
35.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.41/2010	Investigation	Section 151 of CrPC Preventive Arrest
36.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.489/2008	Investigation	Section 151 of CrPC Preventive Arrest
37.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.182/2002	Investigation	Section 151 of CrPC Preventive Arrest

Sl. No.	Name of Court & date(s) of order (s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
		NA	

ప్రచారం నిర్వహిస్తున్న శ్రీరామ్మూర్తి

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా : శ్రీరామ్మూర్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ : సిపిఎం సిపిఐ ఆమ్ ఆద్మీ బలపరిచిన అవనిగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీరామ్మూర్తి నాగాయలంక మండ లంలో బుధవారం విస్తతంగా ప్రచారం నిర్వహించారు. నాగాయలంకలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వాలని కాంగ్రెస్ గెలిస్తే ప్రత్యేక హెూదా వస్తుందని నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని, పేదవారికి ప్రతి కుటుంబానికి రూ 5 లక్షల రూపాయల సహాయంతో పాటు రైతులకు రెండు లక్షల రుణమాఫీ కూడా చేయనున్నట్లు చెప్పారు. అవనిగడ్డ నియోజకవర్గం ఇండియా వేదిక అసెంబ్లీ అభ్యర్థిగా తనకు బందరు పార్లమెంట్ అభ్యర్థి గొల్ల కష్ణకు హస్తం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ కోడూరు నాగాయలంక చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీరరాఘవులు, ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, భీమా శ్రీనివాసరావు, అందే లెనిన్, నియోజకవర్గ స్పీక్ పర్సన్ మద్దాల కోటేశ్వరమ్మ, మహిళా నాయకురాలు జరుగు నాగరాజ్యం ,సిపిఐ నాయకులు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ప్రకటనలకు అనుమతి తప్పనిసరి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 13వ తేదీన జరగనున్న సాధారణ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న అభ్యర్థులు గాని ఇతరులు గాని వారికి సంబంధించిన ఎన్నికల రాజకీయ ప్రచార ప్రకటనలు ప్రింట్ మీడియా (వార్తాపత్రికల)లో ఈనెల 12, 13 తేదీలలో ప్రచురించే ముందు తప్పనిసరిగా ఎంసీఎంసి నుండి ముందస్తు అనుమతి పొందాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈనెల 12, 13వ తేదీలలో వార్తాపత్రికల్లో (ప్రింట్ మీడియాలో) ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు లేదా ఎవరైనా సరే ఎన్నికల రాజకీయ ప్రచార ప్రకటనలు ప్రచురించుకోవాలంటే రెండు (2) రోజులు ముందుగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎంసీఎంసీ) ని సంప్రదించి దరఖాస్తులు అందజేసి అనుమతులు ముందస్తుగా పొందాలన్నారు.

వైసిపితోనే సంక్షేమం సాధ్యం : పేర్ని కిట్టు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : పేద, మధ్య తరగతి వారికి సంక్షేమ పథకాలు వైసిపితోనే సాధ్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కష్ణమూర్తి (కిట్టు) తెల్చి చెప్పారు. బుధవారం మచిలీపట్నం 45, 46, 37 వ డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పేర్ని క్రిష్ణమూర్తి (కిట్టు) మాట్లాడుతూ ఎలాంటి లంచాలకు, వివక్షకు తావు లేకుండా ఏ నెలలో ఏ పథకం వస్తుందో చెబుతూ, ఏకంగా సంక్షేమ కేలండర్ 'నే విడుదల చేసి ఆ ప్రకారం క్రమం తప్పకుండా అమలు చేస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్న నిఖార్సైన ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో ఇదేనన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు వైసీపీ నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న పేర్ని కిట్టు

దస్తావేజులు పోయినవి

నా పేరు కొండేటి అరుణకుమారి, డోర్ నెం. 1-72, ASS No. 74, Rs.No. 89/2A, తాడేపల్లి గ్రామంపచాయతీ, ఘంటసాల మండలం, కృష్ణాజిల్లా. నా ఇంటి దస్తావేజు పత్రాలు నెం. 4556/224 లింక్‌లోని ఒరిజినల్స్ గిఫ్ట్‌డీడ్ పత్రం 40/2014ను మొవ్వ సెంటర్‌లో జిరాక్స్ షాపు వద్ద పోయినవి. ఆ ఒరిజినల్ పత్రాలు ఎవరికైనా దొరికినచో దయచేసి ఈక్రింది నెంబర్‌కు తెలియజేయవలసినదిగా కోరుతున్నాము. సెల్ నెం. **9000200360.**

నోటీసు
మహారాజశ్రీ అవనిగడ్డ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
(జూనియర్ డివిజన్)
ఓ.ఎస్. 21/2024

బిట్వీన్ :
కోసూరు వెంకట కృష్ణ .... వాది
అండ్
దాస్యం వీర వెంకట నాగ సత్యనారాయణ సూరి .... ప్రతివాది

ప్రతివాది : దాస్యం వీర వెంకట నాగ సత్యనారాయణ సూరి, తండ్రి : లేటు యోగనాథ్ సూరి, ఆర్/ఓ అవనిగడ్డ, అవనిగడ్డ మండలం.

మీపై పై కోర్టువారి ఎదుట మీరు వ్రాయించి ఇచ్చిన ప్రామిసరీ నోటు బకాయి రాబట్టుకొనుటకు పై నెంబరు గల దావా దాఖలు చేసినాము. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరాలు వున్న యెడల ది. 17-5-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారు పిలిచినప్పుడు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై అభ్యంతరములు తెలుపుకోగలరు. లేనియెడల మీపై దావా గ్రంథములు నడిపించబడును.

శ్రీ కోర్టువారి అనుమతితో

అవనిగడ్డ
ది. 7-5-2024

ఇట్లు
బొప్పన సుబ్రహ్మణ్యేశ్వరరావు,
వికుర్తి రామకృష్ణ.
న్యాయవాదులు, అవనిగడ్డ
సెల్ : **9959694999**

నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ
I.A.NO.1200 OF 2023
IN O.S.NO.99 OF 2021

గుంటుపల్లి జయశ్రీ ....వాది
AND
మొవ్వ నిరోష ....ప్రతివాదులు

మొవ్వ నిరోష, W/o. గోపికృష్ణ, వయస్సు : 36 సం.లు, D/o (లేటు) వల్లూరిపల్లి శేషు బాబు, నివాసం: C/o వల్లూరిపల్లి వెంకటేష్, మహాలక్ష్మి టవర్సు, D-బ్లాక్, ఫ్లాట్ నెం.102, Beside కార్తికేయ సూపర్ మార్కెట్ పక్కన, తాడిగడప, విజయవాడ- 521 134. ... ప్రతివాది

మీరు పై పిటిషన్ లో ప్రతివాది అయి ఉన్నారు. పై దావా మీ హాజరు కొరకై 24.06.2024 వ తేదిన వాయిదా అయి ఉన్నది. ది.24.06.2024 న మీరు స్వయముగా కానీ లేదా న్యాయవాది గారి ద్వారా కానీ ఉదయం 10 గంటల 30 నిమిషములకు మహారాజశ్రీ ప్రిన్సిపల్ సినియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ నందు హాజరు కావలయును. లేని యెడల, పై పిటిషన్ మీ పరోక్షములో తీర్మానం చేయబడును. ఈ నోటీసు మహారాజశ్రీ ప్రిన్సిపల్ సినియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ వారి ఉత్తర్వుల ప్రకారం జారి చేయటమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది. 24-06-2024

సుంకర రాజేంద్ర ప్రసాద్
విజయవాడ న్యాయవాది
06.05.2024 ఫోన్: **9848127375.**

నోటీసు
మహారాజశ్రీ అవనిగడ్డ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
(జూనియర్ డివిజన్)
ఐ.ఎ. 66/2024 ఇన్ ఓ.ఎస్. 21/2024

బిట్వీన్ :
కోసూరు వెంకట కృష్ణ .... పిటీషనర్/వాది
అండ్
దాస్యం వీర వెంకట నాగ సత్యనారాయణ సూరి .... రెస్పాండెంట్ / ప్రతివాది

రెస్పాండెంట్: దాస్యం వీర వెంకట నాగ సత్యనారాయణ సూరి, తండ్రి : లేటు యోగనాథ్ సూరి, ఆర్/ఓ అవనిగడ్డ, అవనిగడ్డ మండలం.

మీపై పై కోర్టువారి ఎదుట మీరు వ్రాయించి ఇచ్చిన ప్రామిసరీ నోటు ఆధారంగా మీరుThe Coastal Local Area Bank LImited మోపిదేవి వారి వద్ద నిలువలో ఉండి మీరు డ్రా చేయుటకు సిద్ధంగా వున్న మొత్తంను జప్తు కోరుతూ పై నెంబరు గల దావా దాఖలు చేసి అందలి ఐ.ఎ. 66/2024 నెంబరుగాను ఐ.ఎ.లో జప్తు ఉత్తర్వులు కూడా పొందివున్నాము. సదరు ఐ.ఎ.లో మీకు ఎట్టి అభ్యంతరాలు వున్న యెడల ది. 17-5-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారు పిలిచినప్పుడు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై అభ్యంతరములు తెలుపుకోగలరు. లేనియెడల మీపై దావా గ్రంథములు నడిపించబడును.

శ్రీ కోర్టువారి అనుమతితో

అవనిగడ్డ
ది. 7-5-2024

ఇట్లు
బొప్పన సుబ్రహ్మణ్యేశ్వరరావు,
వికుర్తి రామకృష్ణ.
న్యాయవాదులు, అవనిగడ్డ
సెల్ : **9959694999**

FORMAT C-7
(For Candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme court in WP(civil) No.536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **SRI RAMA MURTHY ANDE**
Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS PARTY**
Name of Election : **AP ASSEMBLY GENERAL ELECTIONS- 2024**
*Name of Constituency : **76- AVANIGADDA**

I, **SRI RAMA MURTHY ANDE** a candidate for the above mentioned election, declare for public information and following details about my criminal antecedents:

Sl. No.	Cr. No. & Sec. of Law & PS	Date of FIR	Present Status of the Case
1	118/2013 U/s 353 r/w 34 IPC of Challapalli PS	26-06-2013	PT Vide CC No. 355/19
2	52/2015 U/s 420, 464, 465, 467, 468, 471 r/w 120(B) IPC of Challapalli PS r/w	13-3-2014	UI (Court Stay)
3	520/2022 U/s 447, 506 34 IPC of Challapalli PS	26-11-2022	UI (Being sent to refer)
4	110/2017 U/s 341, 506 r/w 34 IPC of Avanigadda PS	02-6-2017	Case was compromised U/s 320(8) Cr. PC at AJFCM court Avanigadda on 11-12-2021
5	78/2019 U/s 110 Cr. PC of Avanigadda PS	27-3-2019	Bounded over for good behavior
6	81/2020 U/s 110 Cr. PC of Avanigadda PS	11-3-2020	Bounded over for good behavior
7	129/2024 U/s 110 Cr. PC of Avanigadda PS	03-04-2024	Bounded over for good behavior
8	130/2015 U/s 447, 427, 506 r/w 34 IPC of Nagayalanka PS	30-12-2015	This Case was compounded on 12-01-2018 vide CC No. 443/2016
9	23/2020 U/s 447, 427, r/w 34 IPC of Challapalli PS	02-02-2020	Case is UI Charge Sheet filed & CC No. Awaited
10	40/2018 U/s 452, 307, 427, 506 r/w 34 IPC of Nagayalanka PS	24-3-2018	This Case was compounded on 11-12-2018 vide CC No. 410/2018
11	117/2017 U/s 447, 427 506 r/w 34 IPC of Nagayalanka PS	22-09-2017	This Case was Acquitted on 02-02-2022 vide CC No. 896/2017
12	300314/2015 Rayidurga PS	3-11	SUMMONS TO WITNESSES

In the case of election to Council of States or election to Legislative Council by MLAs mention the election concerned in place of name of constituency.

Sd/- SRI RAMA MURTHY ANDE

FORMAT C-1
(for Candidate to publish in Newspapers,TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supereme court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **RAMESH BABU SIMHADRI,**
D.No. 4-107, 4th Ward, Avanigadda,
Krishna District, Andhra Pradesh-521121
Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
(Independent candidates should write "Independent" here)
Name of Election : **LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH**
Name of Constituency : **76 - AVANIGADDA**

I, **RAMESH BABU SIMHADRI** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief Description of offence(s)
1	JFCM Court, Movva	CC 519/2019	PENDING	U/s 143, 188, 341 r/w 149 IPC Agitation for Irrigation Water for the public

(B) Details about cases of conviction for criminal offences

Sl No.	Name of Court & Date (s) of Order(s)	Description of offence (s) & punishment imposed	Maximum punishment Imposed
NA	NA	NA	NA
NA	NA	NA	NA
NA	NA	NA	NA

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of Constituency.

Sd/- RAMESH BABU SIMHADRI,
YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY, 76-AVANIGADDA

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
గురువారం
9 మే 2024

వైసిపి కార్యకర్తల ప్రచారం

ప్రజాశక్తి-చల్లపల్లి చల్లపల్లి మండలం పాగోలు గ్రామపంచాయతీలోని హరిజనవాడ, మేకవారిపాలెంలో బుధవారం పాగోలు గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అవనిగడ్డ నియోజక వర్గ అభ్యర్ధి సింహాద్రి రమేష్ బాబు, కుమార్తె సింహాద్రి నిశ్చల పాల్గొని గడపగడపకు వైఎస్ఆర్సిపి మేనిఫెస్టోను వివరించారు. ఈ ప్రచారంలో కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థుల గెలుపు కోరుతూ ప్రచారం



ప్రజాశక్తి-పమిడిముక్కల : నందమూరి తారక రామారావు స్థాపిం చిన తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడ్డానికి పెట్టిన పార్టీ అని జిల్లా నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు ఆముదాలపల్లి సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలంలోని వీరంకిలాకులు ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఎనలేని కషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలేం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రసంగాలతో

దేశ సమైక్యతకు పెనుముప్పు

• గన్నవరం సభలో సీతారాం ఏచూరి

మాట్లాడుతున్న కె. రామకృష్ణ, సుంకర పద్మశ్రీ

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి : దేశంలో మోడీ హవా తగ్గిపోయిందని, దీంతో ఆయన హిందూ, ముస్లిముల మధ్య ఘర్షణలు పెంచేలా మాట్లాడుతున్నారని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. కాంగ్రెస్, సిపిఐ, ఇండియా వేదిక పార్టీలు బలపరిచిన సిపిఎం గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు, సిపిఎం, సిపిఐ, ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి గొల్లు కృష్ణ, ఇండియా వేదిక అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం కృష్ణాజిల్లా గన్నవరం మండలం దావాజీగూడెం పామర్తినగర్‌లోని ఎస్‌వీఆర్ ఫంక్షన్ హాలులో సభ జరిగింది. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఏచూరి మాట్లాడుతూ రెండు దశల ఎన్నికల తర్వాత మోడీ హవాలేదని తేలడంతో హిందూ, ముస్లిముల మధ్య ఘర్షణలు పెంచేవిధంగా మాట్లాడుతున్నారన్నారు. మోడీ ప్రసంగాలు దేశం ఐక్యతకు, సమైక్యతకు పెద్ద ప్రమాదం తీసుకువస్తాయన్నారు. మోడీని గద్దె దించితేనే ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోగలమన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టు పూర్తికి, రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వలేదని గుర్తు చేశారు. పదేళ్ల మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో దిగజారిందని, ధనవంతులు మరింత ధనవంతులయ్యారని, సామాన్యులు, పేదల ఆదాయాలు పడిపోయాయన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని మోడీ అమలు చేయలేదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేనివిధంగా 42 శాతానికి పెరిగిందన్నారు. జాతీయ ఉపాధి హామీ నిధుల్లో ప్రభుత్వం కోత పెట్టిందన్నారు. సామాన్యుల కుటుంబాల్లో పొదుపు సామర్థ్యం తగ్గిపోయిందన్నారు. జిడిపిలో 72 శాతం అప్పులు పెరిగాయన్నారు. దేశంలో అంబానీ, ఆదానీలాంటి కొద్ది మంది కుబేరులు ఆస్తి మాత్రం భారీగా పెరిగిందన్నారు. దీన్నే బిజెపి...భారత వికాసం అని ప్రచారం చేస్తోందన్నారు. సంపన్నులపై పన్నులు పెంచి ప్రజలకు మెరుగైన విద్య, వైద్య ఉపాధి అవకాశాలు మెరుగుదల చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశాన్ని ఫాసిస్టు హిందూత్వ రాజ్యంగా మార్చడానికి, రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి మోడీ ప్రభుత్వం, దాని వెనుక ఉన్న ఆర్ఎస్ఎస్ పూనుకున్నాయన్నారు. దీనిలో భాగంగానే ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఆర్థిక సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయంపై తీవ్రమైన దాడి జరుగుతోందన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో చర్చలను తగ్గించివేశారని, ఏకపక్షంగా చట్టాలను అమోదించుకున్నారని విమర్శించారు. ఒక్క పార్లమెంటరీ కమిటీ సరిగా పనిచేయడం లేదన్నారు. న్యాయ వ్యవస్థపైన తీవ్రస్థాయిలో వత్తిడులు తీసుకువస్తున్నారని అన్నారు. మరోపక్క ఉపా వంటి చట్టాలను తీసుకువచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే వందలాది మందిని జైళ్లలో పెట్టారన్నారు. ఈ పరిస్తితుల్లో మోడీని మోడీకి మద్దతు ఇస్తున్న రాజకీయ పార్టీలను ఓటించాలని పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయంగా ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఇవి దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ఈ ఎన్నికల ఫలితాలపై ఆధారపడి ఉన్నాయనే అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఏ కేంద్ర ప్రభుత్వం కూడా ఇంతగా విఫలంకాలేదన్నారు. మోడీ అన్ని రంగాల్లో కూడా విఫలమయ్యారని విమర్శించారు. బిజెపి మూడోసారి అధికారంలోకి దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం ఉండదన్నారు. రాష్ట్రంలో సిఎం జగన్ పాలన ఘోరంగా ఉందన్నారు. నియంతలా వ్యవహరిస్తున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు గద్దె దిగాలన్నారు. అప్పుడే రాజధాని, పోలవరం నిర్మాణం జరగడంతోపాటు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆగిపోతుందన్నారు. మహనీ యులు పుచ్చలపల్లి సుందరయ్య ఇక్కడ మూడుసార్లు ఎంఎల్ఎగా గెలిచి ప్రజల హదయాల్లో గుర్తుండిపోయారని అన్నారు.

మోడీ సభ ఉందంటూ నిర్బంధించారు
కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ

ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయన్నారు. బిజెపితో రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు అంటకాగు తున్నాయన్నారు. ఇండియా వేదిక అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందన్నారు. గన్నవరం ప్రాంత ప్రజల గుండెల్లో పుచ్చలపల్లి సుందరయ్య, కాకాని వెంకటరత్నం చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. మహానేతలు ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేస్తే, నేడు కేంద్రంలో మోడీ లాంటి మతోన్మాదులు రాజ్యమేలుతున్నారని అన్నారు. మోడీకి, ఆయనకు కొమ్ము కాస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జగన్‌లకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలు చేస్తున్న తనపై ఇప్పటికే 26 కేసులు పెట్టారని, ఇంకా పోలీసులు వేధింపులకు గురిచేస్తూనే ఉన్నారని అన్నారు. ఎన్ని నిర్బంధాలు పెట్టినా ఈ రాష్ట్రం, దేశం కోసం పోరాడుతూనే ఉంటానని తెలిపారు.

దేశంలో దొంగలు పడి పదేళ్లయింది
కాంగ్రెస్ కృష్ణాజిల్లా అధ్యక్షులు వింతా సంజీవరెడ్డి

దేశంలో మోడీ నాయకత్వంలో దొంగలు పడి పదేళ్లయిందని కాంగ్రెస్ కృష్ణాజిల్లా అధ్యక్షులు వింతా సంజీవరెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని ఐదేళ్లు చంద్రబాబు, మరో ఐదేళ్లు జగన్ ఏ విధంగా చిన్నాభిన్నం చేశారో అందరికీ తెలుసునన్నారు. ఎన్నికల్లో వీరందరికీ గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. టిడిపి, జనసేన, వైసిపిల్లో ఎవరికి ఓటు వేసినా మోడీకి వేసినట్లేనని అన్నారు. మోడీ మరోసారి ప్రధాని అయితే రాజ్యాంగానికి రక్షణ ఉండదన్నారు. పోరాటాల పురిటిగడ్డ గన్నవరం నియోజకవర్గంలో నీతివంతమైన రాజకీయాలు చేస్తున్న సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావును, మచిలీపట్నం ఎంపి అభ్యర్థి గొల్లు కష్ణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

వైసిపి, టిడిపి అభ్యర్థులు వందల కోట్లు ఖర్చు పెడుతున్నారు
సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

గన్నవరం నియోజకవర్గంలో వైసిపి, టిడిపి అభ్యర్థులు వందల కోట్ల రూపాయలు మంచినీళ్ల ప్రాయంలా ఖర్చు పెడుతున్నారని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అన్నారు. డబ్బు, మద్యం ఏరులై పారుతున్నాయన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అవుతుందన్నారు. సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థులు సామాన్య కుటుంబాలకు చెందిన వారని పేర్కొన్నారు. వైసిపి, టిడిపి అభ్యర్థులకు భిన్నంగా సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారని అన్నారు. గన్నవరం ప్రాంతం అంటేనే పోరాటాల పురిటిగడ్డ అన్నారు. ఆంధ్ర ప్రాంతంలో తొలిగా అమరుడైన చింతపల్లి పాపారావుతోపాటు 26 మంది అమరవీరులు ఈ ప్రాంతంలో పేదల కోసం, వ్యవసాయ కార్మికుల కోసం ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. పేదల కోసం పాటుపడిన డాక్టర్ సి.ఎల్ రాయుడు, అట్లూరి శ్రీమన్నారాయణ, మానికొండ సూర్యావతి ప్రజాప్రతినిధులుగా పనిచేసి గుర్తింపు పొందారన్నారు.

అధికారంలోకి వచ్చేది ఇండియా వేదికే
కాంగ్రెస్ మచిలీపట్నం ఎంపి అభ్యర్థి గొల్లు కృష్ణ

ఈసారి దేశంలో అధికారంలోకి వచ్చేది ఇండియా వేదికే అని కాంగ్రెస్ మచిలీపట్నం ఎంపి అభ్యర్థి గొల్లు కృష్ణ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గన్నవరం ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సాగు, తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తనను గెలిపిస్తే కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి అభివద్ధి చేయడంతోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. కమ్యూనిస్టులతో కలిసి పని చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

సిపిఎం గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏ గ్రామం వెళ్లినా పేదలు తమ బాధలు, వెతలు, కష్టాలు, సమస్యలు చెబుతున్నారని, వాటి పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటామని అన్నారు. పలు గ్రామాల్లో ధాన్యం రైతులకు సక్రమంగా డబ్బులు ఇవ్వలేదని, తడిసిన ధాన్యం కొనుగోలు చేయకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. తాము రైతుల పక్షాన నిలబడి పోరాడతామని తెలిపారు. రోడ్లు, డ్రైన్లు, మంచినీరు వంటి సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. పోలవరం కాల్వపై శాశ్వతంగా విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేయాలని, మల్లవల్లిలో పారిశ్రామికీకరణకు చర్యలు తీసుకోవడంతోపాటు భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి తాతయ్య, గన్నవరం సమితి కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు కాట్రగడ్డ స్వరూపరాణి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.వి.లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

యువతుల జానపద నత్యాలు, యువకుల డ్యాన్సులు, సామాజిక స్పృహతో ప్రదర్శించిన నాటికలు, మోడీ దొంగల బండి వంటి ప్రదర్శనలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. అందరినీ ఆలోచింప చేశాయి. సభకు ముందుగా ప్రజానాట్యమండలి కళాకారులు వివిధ కళారూపాలను ప్రదర్శించారు. మోడీ దొంగల బండి ప్రదర్శనకు సభికుల నుండి మంచి స్పందన లభించింది. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల వల్ల ప్రజలు పడుతున్న బాధలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. ఎర్రజెండా విశిష్టతను తెలియజేస్తూ యువతులు ప్రదర్శించిన నత్యం ఆకట్టుకుంది. పేదలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలను తెలియజేసే పాటలకు యువకులు తమ నృత్యాలతో ప్రాణం పోశారు. ప్రజలను చైతన్య పరచడానికి కళలు ఎంతో దోహదపడతాయని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఖాసీం అన్నారు. ఎర్ర జెండా, సుందరయ్య పాటలను కళాకారులు ఆలపించారు. కళారూపాల ప్రదర్శనను కవి పర్యవేక్షించారు.

ప్రజల వైపు నిలబడ్డ

సిపిఎం, కాంగ్రెస్‌లను గెలిపించాలి

- బైక్ ర్యాలీ, సభల్లో సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వల్లూరి భార్గవ్ పిలుపు
- విశేషంగా ఆకట్టుకున్న బైక్ ర్యాలీ
- హోరెత్తిన నినాదాలు, రెపరెపలాడిన సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ జెండాలు
- నియోజకవర్గాన్ని చుట్టి వచ్చిన ఎన్నికల ప్రచారం



ఓట్లు అభ్యర్థిస్తున్న సిపిఎం అభ్యర్థి బాబురావు, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వల్లూరి భార్గవ్

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ సెంట్రల్ నియోజక వర్గంలో వైసిపి, టిడిపి అభ్యర్థులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు వారి కుటుంబ సభ్యులు, అనుచరులు నిత్యం ఘర్షణలు, రెచ్చగొడుతూ ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుంటున్నారని, ఇటువంటి వారికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 58, 59, 60, 61, 62, 63, 64 డివిజన్లతో పాటు సింగ్‌నగర్ ఫ్లైఓవర్ మీదుగా అల్లూరి సీతారామరాజు బ్రిడ్జీ సెంటర్, ముత్యాలంపాడు, (గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్), భగత్‌సింగ్ రోడ్డు, బిఆర్‌టిఎస్ రోడ్డు, గాంధీనగర్, గవర్నర్‌పేట తదితర ప్రాంతాలను కలుపుతూ బీసెంట్ రోడ్డు మహంతి మార్కెట్ ఏరియా వరకు ప్రత్యేక ప్రచార వాహనంతో పాటు బైక్ ర్యాలీ ద్వారా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వల్లూరి భార్గవ్, సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు విస్తత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆమ్‌ఆద్మీపార్టీల నాయకులు, కార్యకర్తలు జెండాలు చేబూని, భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ముగింపు కార్యక్రమం బీసెంట్ రోడ్డులోని మహంతిమార్కెట్ (అన్సారిపార్కు) సెంటర్‌లో ముగింపు సభ కార్యక్రమం జరిగింది. ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు నియోజకవర్గం మొత్తం బైక్ ర్యాలీతో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్, సిపిఎం అభ్యర్థులు వల్లూరి భార్గవ్, చిగురుపాటి బాబూరావులను గెలిపించాలని ర్యాలీలో పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ బైక్ ర్యాలీ నియోజకవర్గం ప్రజల్లో విశేషంగా ఆకట్టుకుంది. కాంగ్రెస్, సిపిఎం జెండాలు వీధుల్లో రెపరెపలాడాయి. నేతలు, కార్యకర్తల నినాదాలు దారిపొడవునా హోరెత్తాయి. కాంగ్రెస్, సిపిఎం బైక్ ర్యాలీ ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా బీసెంట్ రోడ్డులో జరిగిన సభనుద్దేశించి సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ...విజయవాడ నగరాభివృద్ధి, ప్రధానంగా సెంట్రల్ నియోజకవర్గాన్ని పూర్తిగా విస్మరించి, డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసి, గెలుపొందాలనే వైసిపి, టిడిపి అభ్యర్థులకు ఓటు అనే ఆయుధం ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేసే సిపిఎం అభ్యర్థి తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా, విభజన హామీల అమలు. రాజధాని అమరావతి నిర్మాణం, విశాఖ ఉక్కు తదితర అంశాలపై సమాధానం చెప్పలేక మోడీ అయోధ్య రామాలయం అంశాన్ని ముందుకు తేవటం శోచనీయమని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వల్లూరి భార్గవ్, నాయకులు నరహరిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ శాసనసభలోను బిజెపి పెత్తనాన్ని ఎదుర్కోవాలని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని కోరారు. బిజెపి, మోడీ దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్, కమ్యూనిస్టులు పోరాడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కెవి భాస్కరావు, మాజీ మేయర్ మల్లికాబేగం, కాంగ్రెస్ నాయకులు వి గురునాథం, వేముల శ్రీనివాస్,సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణరావు, నాయకులుకె దుర్గారావు, ఝూన్సీ, సిహెచ్ శ్రీనివాస్, కోటా కళ్యాణ్, పీర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలి

• కలెక్టర్ డికె బాలాజీ

గుడివాడలో మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-గన్నవరం : ఎన్నికలలో నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా పోలింగ్ విధులు నిర్వహించి ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిఒలు, ఏపీవోలకు సూచించారు. గన్నవరం అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు బుధవారం ఉంగుటూరు మండలం తేలప్రోలులో ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్ క్షుణ్ణంగా చదవి అర్థం చేసుకోవాలని, తద్వారా నిబంధనల పట్ల అవగాహన కలిగి పొరపాట్లకు ఆస్కారం లేకుండా విధులు నిర్వహించాలని సూచిం చారు. ప్రిసైడింగ్ అధికారిగా ఏఏ రిపోర్టులు, ఎప్పుడెప్పుడు, ఏ ఏ ఫారాల్లో ఇవ్వాలి అనే విషయాలు ముందుగా అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఫారంలో కాలమ్స్ చదువుకుని సరైన సమాచారంతో నింపాలని సకాలంలో ఖచ్చితమైన రిపోర్టులు పంపా లన్నారు. జాయింట్ కలెక్టర్, గన్నవరం నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మ, బాపులపాడు తాసిల్దార్ ఏ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుడివాడ : సాధారణ ఎన్నికల పోలింగ్‌కి సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు బుధవారం స్థానిక వి.కె.ఆర్,విఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ముందు రోజు రిసెప్షన్ సెంటర్కు సకాలంలో చేరుకోవాలన్నారు. ప్రిసైడింగ్ అధికారిగా ఏఏ రిపోర్టులు, ఎప్పుడెప్పుడు, ఏ ఏ ఫారాల్లో ఇవ్వాలి అనే విషయాలు ముందుగా అవగాహన కలిగి ఉండాలని, ఖచ్చితమైన రిపోర్టులు పంపాలన్నారు.

నేడు పోలీసులకు ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 9వ తేదీన జిల్లాలోని అన్ని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో పోలీస్ సిబ్బందికి ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. కష్ణా, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో పోలీసు సిబ్బంది ఎక్కువగా శాంతిభద్రతల బందోబస్తు విధులు నిర్వహించడం వలన ఈ నెల 7, 8 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోలేదని, ఎన్నికల సంఘం దష్టికి వచ్చిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారన్నారు. అటువంటి వారికి ఈ నెల 9వ తేదీన ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు కష్ణ జిల్లాలో పనిచేస్తూ జిల్లాలోనే ఓటు హక్కు కలిగిన పోలీసు అధికారులు, సిబ్బంది వారి ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునే సౌకర్యం కల్పించామన్నారు.ఇందుకోసం జిల్లాలోని అన్ని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.కావున పోలీసు అధికారులు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు.

కొడాలి
నాని ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి, గుడివాడ రూరల్: గుడివాడ మండలంలోని చిన్నవానిగూడెం, సిపూడి, కాసిపూడి గ్రామాల్లో ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. మరో ఆరు రోజులు పాటు జరిగే మహ సంగ్రమంలో ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ 59 నెలల కాలంలో గతంలో ఎన్నడూ చూడని మార్పులు చూసామని, గతంలో ఎన్నడు జరిగిన విప్ల వాలు జగనన్న ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న కైలే జ్ఞానమణి

వైసిపి నాయకుల ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : పామర్రు నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్ కుమార్ ను గెలిపించాలని తల్లి బాపులపాడు మండల మాజీ జడ్పిటిసి, కృష్ణాజిల్లా వైఎస్ఆర్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి బుధవారం మండలంలోని గురువింద పల్లి లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గత ఐదు సంవత్సరాలలో ఎమ్మెల్యేగా కైలే అనిల్ కుమార్ పనిచేసి నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో నడిపించారని, గ్రామంలో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను ప్రజలందరికీ వివరించారు. గ్రామ సర్పంచి ఉమ్మడిశెట్టి ఉదయ భాస్కర్, జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వర రెడ్డి, ఉప సర్పంచ్ పోతురాజు నాగ జయరాజు, వల్లే పోతురాజు, పోతురాజు నాగమల్లేశ్వరరావు తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకుందాం

ప్రజాశక్తి - తిరువూరు : భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటుహక్కుని ఎటు వంటి ప్రలోభాలకు గురిగాకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తెలంగాణకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు డి.సుధాకర్ కోరారు. ఓటరు చైతన్య బైక్ యా త్రలో భాగంగా ఆయన బుధవారం తిరువూరులో పర్య టించి మాట్లాడుతూ గ్రామాల్లో కంటే పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదు అవుతుందని, విద్యావంతులు, యువకులు కూడా తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జెవివి తిరు వూరు శాఖ ప్రతినిధులు ఏం. రాం ప్రదీప్, ఎస్. డి. సుభానీ ఆయనకు స్వాగతం పలికారు.

దేవాలయంలో మైకు ధ్వంసం

ప్రజాశక్తి - నందిగామ : శ్రీ శుఖశామలాంబ సమేత రామలింగేశ్వర దేవస్థానంలో స్వామి వారి భక్తి గీతాలు వస్తున్న తరుణంలో ప్రదక్షిణలు చేస్తున్న అమ్మినేని జ్వాల ప్రసాద్ స్వామివారి భక్తి గీతాలు నచ్చక ఆక్రోసానికి గురై మైక్ ధ్వంసం చేశారు. ఈ క్రమంలో ఆలయ సిబ్బందికి టిడిపి నాయకుడు జ్వాలా ప్రసాద్‌కు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఆలయ అధికారులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

పాలిసెట్లో బెజవాడ రాజారావు హైస్కూల్ కోచింగ్ సెంటర్‌లో 88 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - భవానీపురం : విద్యాధరపురం అరవింద వీధిలో గల బెజవాడ రాజారావు హైస్కూల్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు 2024 లో జరిగిన పాలిసెట్ పరీక్షలలో 88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బెజవాడ రాజారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత 19 సంవత్సరాలుగా పాలిసెట్ కోచింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ఈ ఏడాది 2024లో జరిగిన పాలిసెట్ పరీక్షలలో మా మా కోచింగ్ సెంటర్ నుండి 24 మంది విద్యార్థులు పాలిసెట్‌కు హాజరు కాగా 21 మంది విద్యార్థులు ర్యాంకులతో సీట్లు సంపాదించి, 88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బెజవాడ రాజారావు తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

మోడీ, జగన్‌లను ఓడించాలి

-మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గాభవానీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో మోడీ, జగన్ నటనాసార్వభౌములని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గాభవాని అన్నారు. బుధవారం 38వ డివిజన్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇండియా వేదిక అభ్యర్థులకు అఖండ విజయాన్ని చేకూర్చాలని, సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి జీ కోటేశ్వరరావు కంకి కొడవలి గుర్తుపై, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వల్లూరు భార్గవ్ హస్తం గుర్తుపై అమూల్యమైన ఓట్లు వేసి వీరిద్దరికీ అఖండ విజయాన్ని చేకూర్చాలని ఇంటింటికి కరపత్రాల ప్రచార కార్యక్రమాన్ని విస్తతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా భవానీ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రత్యేక హోదా, యువతకు ఉపాధి అవకాశాలు ఉసెత్తకుండా రామభజన చేస్తూన్నారనారు. రాష్ట్రంలో జగన్ ప్రతిపక్షంలో ఉండగా అమరావతే రాజధాని అని, అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు అంటూ రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గాంబ, పి రాణి, తమ్మిన దుర్గ, డి సీతా రావమ్మా, డి రమణమ్మ, బి శాంత, వెలాంగని రాణి, తదితరులున్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - ఘంటసాల : స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ మొవ్వ పరిధిలో గల ఘంటసాల మండలం పూషడం గ్రామంలో అక్రమం మద్యం సీసాలు నిల్వ ఉంచినట్లు వచ్చిన సమాచారం మేరకు కష్ణా జిల్లా ఎస్పీ జి.వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఎస్ఈబి కష్ణా జిల్లా ఈఎస్ జి.గంగాధరరావు, ఏఈఎస్ జి.పాండురంగావు సూచనలతో ఆరు మద్యం కేసులు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. 180 ఎంఎల్ పరిమాణం కలిగిన 288 సీసాలను గోనె మూటలను స్వాధీనం చేసుకుని బీమా వెంకటేశ్వరరావు అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించామని తెలిపారు. సదరు వ్యక్తిని మొవ్వ జేఎఫ్ సిఎం కోర్టు మెజిస్ట్రేట్ రాజన్ ఉదయ్ ప్రకాష్ 14 రోజులపాటు రిమాండు విధించారని మొవ్వ ఎస్.హెచ్.ఏ వి.దేవరామరాజు తెలిపారు. మొత్తం మద్యం సీసాల విలువ రూ.42,400గా నిర్ధారించామన్నారు. సదరు దాడులలో గ్రామ వీఆర్వో తోట రవికుమార్ తోపాటు ఎస్ఈ స్టేషన్ ఎస్ఐ పి.హేమ సుష్మిత, హె, పి.రంగబాబు, సిబ్బంది రాజ్ కుమార్, అహమ్మద్, గోపినాధ్, ఎక్సైజ్ ఎస్ఐ ఎస్.సుభాని, హెచ్.సి డి.రామకష్ణ పాల్గొన్నారు.

ప్రచారం ఉధృతం

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : 63వ డివిజన్ రాజీవ్‌నగర్‌లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి సెంట్రల్ సిటీ సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబురావు సతీమణి సునంద కలిసి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సెంట్రల్ సిటీ సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబురావు సతీమణి సునంద మాట్లాడుతూ విజయవాడ నగరం అభివృద్ధి చెందాలంటే పిలిస్తే పలికే నాయకులు చిగురుపాటి బాబురావు ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి నక్షత్రంపై ఓట్లు వేసి గెలిపించాలని వైసిపి, టిడిపిను ఓడించాలని పిలుపునిచ్చారు. ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు శ్రీదేవి మాట్లాడుతూ ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు సింగ్‌నగర్, పాయకాపురం, రాజీవ్ నగర్ ప్రాంతాల్లో ప్రజల కోసం అనేక పోరాటాలు చేశామని మంచినీటి సమస్య ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న ముందుండే వ్యక్తి చిగురుపాటి బాబూరావు అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఆలోచించి సిపిఎం అభ్యర్థి గెలుపు కోసం మద్దతు ఇవ్వండి ఒక్క అవకాశం ఇవ్వాలని సుత్తి కొడవలి నక్షత్రంపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇండియా వేదిక బలపరిచిన విజయవాడ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వల్లూరు భార్గవ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బొంగు రాంబాబు మధు సువర్ణ బి శిరీష మరియమ్మ వెంకటరత్నం లక్ష్మీ సూరిబాబు సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. 64 డివిజన్‌లో సునంద ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 64వ డివిజన్ ఇంచార్జ్ ఝాన్సీ పిచ్చమ్మ అప్పారావు ఆంజనేయులు రెడ్డి సావిత్రి దేవి మౌనిక నిర్మల పాల్గొన్నారు.

కొలికపూడి ప్రచారం

ప్రజాశక్తి - గంపలగూడెం : గ్రామాల్లో రహదారులు డ్రైనేజీల పరిస్థితులు చూస్తుంటే జగన్మోహన్ రెడ్డి పరిపాలన గుర్తొస్తుందని తిరువూరు నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్ రావు తెలిపారు. బుధవారం మండలంలోని పెద్ద కొమెర, కొత్తపల్లి, తదితర గ్రామాల్లో పర్యటించి, ప్రసంగించారు. గ్రామాల్లో కనీస వసతులు లేకుండా జగన్మోహన్ రెడ్డి కేవలం బటన్ నొక్కుడే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.

పడమట దళితవాడలో వైసిపి ప్రచారం

బుధవారం సాయంత్రం స్థానిక పడమట దళిత వాడలో టౌన్ పార్టీ వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరిగి ఓటర్లను కలిశారు. పార్టీ మేనిఫెస్టోను వివరించి, కరపత్రాలు అందజేస్తున్నారు. అనంతరం అభ్యర్థులను గెలిపించాలంటూ, ఫ్యాన్ గుర్తుపై ఓటెయ్యాలన్నారు.

వ్యాపారులకు అండగా ఉంటాం

జగ్గయ్యపేట: ప్రచారంలో భాగంగా పట్టణంలో ముక్త్యాల మెయిన్ రోడ్డు బంగారు కొట్ల సెంటర్లో స్థానిక టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ వ్యాపారస్తులకు అన్ని విధాలుగా టిడిపి అండగా ఉంటుందని అన్నారు.

యువత ముందే స్వస్థలాలకు చేరుకోవాలి

జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నియోజవర్గానికి సంబంధించి యువత ఎవరు ఎక్కడ ఉన్నా 13కి ముందే వారి వారి స్వస్థలాలకు చేరుకోవాలని టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సతీమణి శ్రీరాం శ్రీదేవి (అమ్మాజీ) విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాత్రి పట్టణంలోని 28వ వార్డు 55వ బూత్ రంగు బజార్‌లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి మహిళలతో, నాయకులతో కలిసి శ్రీరాం తాతయ్య సతీమణి శ్రీరాం శ్రీదేవి, శ్రీరాం చిన్నబాబు సతీమణి శ్రీరాం శ్రీవల్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీధిలోని ప్రతి ఇంటింటికి వెళ్లి తన భర్త శ్రీరాం తాతయ్య గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు గుర్తు చేసి, టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. ఎమ్మెల్యేగా శ్రీరాం రాజగోపాల్‌ని, ఎంపిగా కేశినేని శివనాథ్ చిన్నిని గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మొహమ్మద్ పేట క్రాస్ రోడ్డులో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులతో కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఫ్యాన్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరు

ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని తద్వారా జన హృదయనేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరొకసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారని ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణంలోని 16వ వార్డు చెరువు బజార్‌లో ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయ భాను విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

'చంద్రబాబును నమ్మి మోసపోయిన రోజులు చాలు'

పట్టణంలోని 24, 30వ వార్డులలో బుధవారం వైసిపి ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ గత మానిఫెస్టో (2019-2024) చూపించి ఇవి చేశాం రాబోయే మానిఫెస్టోలో ఇచ్చినవి చేస్తామనే నమ్మకం ఉంటేనే మాకు ఓట్ వేయండి అని అడిగే దమ్మున్న లీడర్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఇంతక ముందు చేసినవి ఏదైనా చూపించి, నిరూపించి ఓట్లు అడగాలని ప్రతిపక్ష పార్టీ నాయకులను చైర్మన్ హెచ్చరించారు. జగ్గయ్యపేటలో గత 5 సంవత్సరాలుగా మంచి చేశామని, మళ్ళీ వస్తామని ధీమా వ్యక్తం చేశారు.

'సూపర్ సిక్స్ పథకాలను నమ్మొద్దు'

గతంలో చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని మరోసారి ప్రజలను మోసగించడానికి సూపర్ సిక్స్ పథకాలంటూ వస్తున్న వారిని నమ్మొద్దని ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను సోదరి బేబి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం 22వ వార్డు నాగమయ్య బజారులో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను విజయాన్ని కాంక్షిస్తూ ఉదయభాను కుటుంబ సభ్యులు విస్తతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఉదయభాను సోదరి బేబీ, కుమార్తె పద్మ ప్రియాంక, కోడలు కావ్య, మేనల్లుడు ప్రతీక్ (బిన్ను) పలువురు మహిళా నేతలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

మంచి చేశాం... మళ్లీ వస్తాం

గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి కుల, మత, ప్రాంత, పార్టీలకతీతంగా మంచి చేశామని యువ నాయకులు ప్రసాద్ బాబు అన్నారు. మండలంలోని మల్కాపురం గ్రామంలో ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను గెలుపును కాంక్షిస్తూ యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ (చిన్న) ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఉదయభాను గెలుపు కోరుతూ ప్రచారం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను గెలుపు కోరుతూ వారి సోదరీమణి బేబీ, కోడలు కావ్య, మేనల్లుడు ప్రతిక్ (బిన్ను)లు మంగళవారం రాత్రి పట్టణంలోని 3, 6 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం : వైసిపి

ప్రజాశక్తి - నందిగామ : సాధ్యం కానీ హామీలివ్వడంలో చంద్రబాబు నేర్పరి అని, టిడిపి హామీలు బూటకమని తేలిపోయిందని వైసిపి నందిగామ ఎంఎల్ఏ అభ్యర్థి మొండితోక జగన్ మోహన్‌రావు విమర్శించారు. నందిగామ మండలం కమ్మవారి పాలెం, రాఘవాపురం, పల్లగిరి గ్రామాల్లో బుధవారం వైసిపి అభ్యర్థి మొండితోక జగన్ మోహన్‌రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

6వ వార్డులో వైసిపి ప్రచారం

నందిగామ పట్టణంలో స్థానిక 6వ వార్డులో మొండితోక జగన్మోహన్ రావు శాసన సభ్యులుగా విజయాన్ని కాంక్షిస్తూ, కేశినేని నాని పార్లమెంటు సభ్యులుగా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ రాష్ట్రానికి సంబంధించిన మేనిఫెస్టో, నందిగామకు సంబంధించిన లోకల్ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను ఇంటింటికి ప్రచారం చేస్తూ బుధవారం కరపత్రాలను అందించారు.

ప్రచారంలో తంగిరాల సౌమ్య

నందిగామ పట్టణం 9,10,12 వార్డుల్లో టిడిపి నందిగామ అసెంబ్లీ అభ్యర్థి తంగిరాల సౌమ్య బుధవారం విస్తృత ప్రచారం చేశారు.

టిడిపి విజయాన్ని కాంక్షిస్తూ వీరాస్వామి ప్రచారం

నందిగామ మండలంలోని కొత్త బెల్లంకొండ వారి పాలెం, లింగాలపాడు గ్రామలల్లో బుధవారం విజయవాడ ఎన్.డి.ఏ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాద్ చిన్ని ,నందిగామ ఎన్ డి.ఏ ఎంఎల్ఏ అబ్యర్ది తంగిరాల సౌమ్య విజయాన్ని కాంక్షిస్తూ టిడిపి నందిగామ మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి ప్రచారం చేశారు. టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలతో కలసి గడప, గడపకు వెళ్లి విస్తతంగా ప్రచారం చేశారు.

సింగ్‌నగర్‌లో బాబూరావు గెలుపుకోసం ప్రచారం

జగ్గయ్యపేటలో సామినేని కుటుంబీకుల ప్రచారం

నందిగామలో సౌమ్య ప్రచారం

కంచికచర్లలో వైసిపి గెలుపునకు ప్రచారం

తిరువూరులో వైసిపి ప్రచారం

వైసిపి గెలుపు కోరుతూ ప్రచారం

ప్రజాశక్తి - తిరువూరు : వైసిపి విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తిరువూరు పట్టణంలో బుధవారం రాత్రి భారీ ప్రదర్శన నిర్వహించారు. కేశినేని శ్రీనివాస్, స్వామిదాసు ప్రజలకు అభివాదం తెలుపుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా బోసు బొమ్మ సెంటర్లో కేశినేని శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రాన్ని దివాలా తీశారని ఆరోపించారు.

మంచికి అండగా నిలవాలి : మొండితోక శశికళ

ప్రజాశక్తి - కంచికచర్ల : ఈ ఐదేళ్లలో సమర్థవంతమైన పాలన అందించడమే కాకుండా ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సేవ చేసిన వైసిపి.అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావును మరోసారి గెలిపించాలని ఎమ్మెల్సీ సతీమణి మొండితోక శశికళ అన్నారు. కంచికచర్ల వసంత కాలనీలో నందిగామ వైసిపి అభ్యర్థి జగన్మోహనరావు గెలుపు కోరుతూ ఆమె గురువారం సాయంత్రం ప్రచారం నిర్వహించారు.

మేనిఫెస్టో వివరిస్తూ ప్రచారం

ప్రజాశక్తి - విసన్నపేట : విసన్నపేట మండలం తాతకుంట్ల గ్రామంలో ఎన్‌టి.వెంకటేశ్వర ఆధ్వర్యంలో టిడిపి, ఉమ్మడి పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని వివరిస్తూ గ్రామస్తులను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ డాక్టర్ కష్ణ చైతన్య, తాత కుంట్ల తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మేడ రాజశేఖర్, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కోలేటి రంగారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరమాచినేని కృష్ణ ప్రసాద్ మాజీ సర్పంచ్లు గోపాలం బాణావత్తు కష్ణ వాసవి ఇండియన్ గ్యాస్ డీలర్ పులపాక శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

కూటమి నాయకుల ప్రచారం

మాట్లాడుతున్న బుద్ధ ప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్

ప్రజాశక్తి - అవనిగడ్డ : టిడిపి బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థులు మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అవనిగడ్డ నియోజకవర్గం అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ విజయం కోరుతూ కూటమి నాయకులు ప్రచారం నిర్వహించారు నాగాయలంక మండల పరిధిలోని సంగమేశ్వరం కమ్మన మోలనాలి స్వర్ణ గొంది గ్రామాల్లో బందరు పార్లమెంటు అభ్యర్థి తనయుడు అనుదీప్ బుద్ధ ప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ పర్యటించారు. ఈ సందర్భంగా తాము అధికారంలోకి వస్తే తీర గ్రామాల దాహార్తి తీరుస్తామని హామీ ఇచ్చారు. సంగమేశ్వరంలో భూ సమస్య పరిష్కారం చేస్తామన్నారు. తాగునీరు సాగునీటి సమస్య లేకుండా చూస్తామని ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన రెండు ఓట్లను గాజు గ్లాస్ గుర్తుపై వేసి కోటమీ అభ్యర్థులు బాలశౌరి బుద్ధ ప్రసాద్లను గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు మాజీ జడ్పిటిసి కన్నా నాగరాజు మాజీ ఏఎంసీ చైర్మన్ తుంగల కోటేశ్వరరావు మత్స్యకారుల సంఘం రాష్ట్ర నాయకులు లకనం నాగాంజనేయులుతో పాటు పెద్ద సంఖ్యలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఒకటో వార్డులోని పాత ఎల్ఐసి బజార్ ప్రగతి రోడ్డు సాయిబాబా గుడి వైపునున్న ఆర్టీసీ కాలనీలో లక్ష్మీ థియేటర్ రోడ్డు ఆర్యవైశ్య కాలనీ లో ప్రచారం నిర్వహించారు బుద్ధ ప్రసాద్ కోడలు మండలి వెంకట్రామ్ సతీమణి సాయి ప్రియ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండే రాఘవ అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ మెగావత్ గోపి లుక్కా శ్రీనివాసరావు తెలుగు మహిళ నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు

ప్రచారంలో వైసిపి అభ్యర్థి

అవనిగడ్డలో వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ నాగాలంక మండలాల్లో వైసిపి నాయకులు రమేష్ బాబు కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు బుధవారం నాగాయలంక మండల పరిధిలోని ఎదురు మొండి గ్రామపంచాయతీ పరిధిలోని ఎదురు మొండి ఏసు పురం కష్ణాపురం జింకపాలెం గొల్లమంద బ్రహ్మయ్య గారి మూల బొడ్డువారిపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు అవనిగడ్డ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు తనయుడు సింహాద్రి వికాస్ ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సింహాద్రి రమేష్ బాబు మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ లను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉగాది శేషగిరిరావు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది చిన్న తదితరులు పాల్గొన్నారు. అవనిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని లంకమ్మమాన్యం పులిగడ్డ పంచాయతీ పరిధిలోని గౌడ పాలెం పాతకోట వసుమట్ల పల్లెపాలెంలో ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బాబు సతీమణి కెప్టెన్ లక్ష్మీ మహిళా కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థిగా సింహాద్రి రమేష్ బాబును బందరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావుకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీ దేవి జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా ఎంపీటీసీలు తోట గణేష్ అవనిగడ్డ స్వర్ణకుమారి మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష పార్టీ నాయకులు రాజనాల మాణిక్యాలరావు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నలకుర్తి రమేష్ సచివాలయం టు కన్వీనర్ అన్నపురెడ్డి గణేష్ రైతు విభాగం జిల్లా కార్యదర్శి సామర్ల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

Format C-1

(For Candidate to Publish in Newspapers, TV)

Declaration about Criminal Cases

(As per the Judgment dated 25th September, 2018, of Hon'bel Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Unior of India & Anr)

Name and Address of Candidate : **BOYINA BUDDA PRASAD**
Hamsaladeevi, H/o Palakayatippa, Koduru Mandal, Krishna District, Andhra Pradesh - 521328

Name of Political Party : **NAVARANG CONGRESS PARTY**

(Independent Candidates shoud write " Independent" here)

Name of Electikon : **LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH**

Name of Constituency : **76 - AVANIGADDA**

I, **BOYINA BUDDA PRASAD** Candidate for the above mentioned election, declare for public information and following details about my criminal antecedents.

(C) Pending Criminal Cases :

Sl.No.	Name of the Court	Cases No. and dated	Status of case(s)	Section(s) of Act concerned and Brief description of offence(s)
1.	JFCM, Avanigadda	353/2020	Pending	U/s 341, 323 r/w 34 IPC

(D) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of Court & date(s) of order(s)	Description of Office(s) & Punishment imposed	Maximum Punishment imposed
N.A	N.A	N.A	N.A
N.A	N.A	N.A	N.A
N.A	N.A	N.A	N.A

SD/- BOYINA BUDDA PRASAD,
NAVARANG CONGRESS PARTY,
76-AVANIGADDA

పాలిసెట్లో స్రవంతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గన్నవరం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన పాలిసెట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ 2024 ఫలితాలలో గన్నవరం స్రవంతి హై స్కూల్ విద్యార్థులు ఎస్ వి వి సత్యనారాయణ (113 /120 మార్కులు) 237, డి.అఖిల్ (110 /120 మార్కులు) 364వ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని స్కూల్ ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకష్ణ తెలిపారు. వారితో పాటు ఎం.ప్రవీణ 1561, బి.శశికుమార్ 1754, వి.రేవంత్ 2213, బి.గణేష్ కుమార్ 2499, ర్యాంకులు సాధించారని తెలిపారు. విజేతలను ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకృష్ణ ఉపాధ్యాయులు, అభినందనలు తెలిపారు.

మేనిఫెస్టో బుక్లెట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ చే ముద్రించబడిన పీపుల్స్ మేనిఫెస్టో బుక్లెట్, కరపత్రాలు బుధవారం ఆవిష్కరించారు. జనవిజ్ఞాన వేదిక కొండపల్లి పట్టణ కమిటీ సమావేశం జె వి వి కొండపల్లి శాఖ అధ్యక్షులు ఎస్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జెవివి నాయకులు మాట్లాడుతూ రాజకీయ పార్టీలను అభ్యర్థులను అడగదలచుకున్న కొన్ని విషయాలపై ముద్రించిన కరపత్రాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మామిడి సీతారామారావు, వెనిగళ్ళ మురళీమోహన్, పెట్ల కామేశ్వరరావు, ఎస్ మస్తాన్ వలీ, ఏ ఎలమందయ్య ఎస్.కె సర్దార్ సాహెబ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి బొర్రా కిరణ్ ప్రచారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరం నియోజకవర్గ కాంగ్రెస్స్ పార్టీ అభ్యర్థి బొర్రా కిరణ్ గుంటుపల్లి వ్యాగన్ వర్కు షాప్ వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రైల్వే ఉద్యోగస్థులతో కాంగ్రెస్ పార్టీ అందించనున్న గ్యారంటీ ల గురించి వివరించారు. ప్రచారంలో బొర్రా కిరణ్తో పాటు సిపిఎం నాయకులు పీవీ ఆంజనేయులు, పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.

అకాల వర్షానికి అరటి తోటలు నేలమట్టం

ప్రజాశక్తి - తోట్లవల్లూరు : మండలంలో మంగళవారం సంభవించిన అకాల గాలి, వర్షానికి అరటి తోటలు పూర్తిగా విరిగి నేలమట్టమయ్యాయి. మండలంలో సుమారు 42 హెక్టార్లలో అరటి తోటలు విరిగిపోయినట్టు ఓ ప్రాథమిక అంచనా. అరటిపంట చేతికి అంది వచ్చే టైంలో అకాల వర్షం, గాలి సంభవించడంతో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. అధికారులు వెంటనే స్పందించి పంట ఎన్యుమరేషన్ చేసి అరటిపంటలు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

Format C-1

(For Candidate to publish in news Papers, TV)

Declaration about criminal cases

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **BORRA KIRAN, S/o BORRA VENKATESWARA RAO RESIDENT OF DOOR NO. 4-68/2, KALYANAMANDAPAM STREET, KONDAPALLI, KONDALPALLI MUNICIPALITY, NTR DISTRICT-521 228, ANDHRA PRADESH.**

Name of political party : **INDIAN NATIONAL CONGRESS**

(Independent Candidates should write "Independent" here)

Name of Election : **General Election to Andhra Pradesh Legislative Assembly 2024**

Name of Constituency : **082-MYLAVARAM CONSTITUENCY**

I **BORRA KIRAN**(Name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

S.NO.	Name of the court	Case No. and dated	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	N/A	95/2024 Tadepalli Police Station, Tadepalli	151 Crpc Arrest to prevent the commission of cognisable offence
2	N/A	105/2012 G.Konduru Police Station, G.Konduru	O BLSA The Bonded Labour System

Sd/- BORRA KIRAN
082-MYLAVARAM CONSTITUENCY

నేలకొరిగిన అరటి : రైతులకు తీవ్ర నష్టం

ప్రజాశక్తి - మోపిదేవి : మండల పరిధిలోని ఉద్యాన పంటలు ముఖ్యంగా అరటి తోటలు ఈదురు గాలులకు అకాల వర్షానికి నేలకొరిగి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి అక్కడ అక్కడ అడపాదడపా నిలిచి ఉన్న చెట్లు గాలులకు ఆకులు పగిలిపోయి తదుపరి ఫలసాయం ఇవ్వడానికి పనికిరాకుండా పోతాయని నాగాయతిప్ప గ్రామానికి చెందిన విశ్వనాధపల్లి రాజారావు వాపోయాడు. సిపిఎం నాయకులు మద్దాల వెంకటేశ్వరావు సురేష్ బుధవారం పడిపోయిన అరటి పరిశీలించి రైతుల గోడు విన్నారు. మండల పరిధిలోని మోపిదేవి లంక బొబ్బర్లంక గ్రామాల్లో అరటి తోటలకు నష్టం ఏర్పడిందని రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని ఈ సందర్భంగా సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు

చెక్పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటుపల్లి ఇంటర్ డిస్టిక్ చెక్ పోస్టులను అబ్జర్వర్ ప్రీతిందర్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో శాంతి భద్రతల దృష్ట్యా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ నెల 13న పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో డబ్బు, మద్యం అక్రమ రవాణ జరుగకుండా జిల్లాలోని అన్ని చెక్ పోస్టుల వద్ద పోలీస్ సిబ్బంది గట్టి నిఘా ఉంచాలని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దులు జిల్లా సరిహద్దులు ఇరువైపులా వచ్చి పోయే వాహనాలను పూర్తిగా తనిఖీ చేసిన తరువాతే విడిచి పెట్టాలన్నారు. అధిక మొత్తంలో నగదు, విలువైన వస్తువులు ధ్రువీకరణ పత్రాలు లేకుండా రవాణ జరుగుతుంటే స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద రికార్డులు తనిఖీ చేశారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద పోలీస్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీస్ పరిశీలకులు ప్రీతిందర్ సింగ్ ఆదేశించారు.

కొండపల్లిలో టిడిపి అభ్యర్థి షో

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి లో ఎన్డీయే కూటమి తెలుగు దేశం పార్టీ మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వసంత వెంకట కష్ణ ప్రసాద్, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని),జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహన్ రావు, బిజెపి ఇన్చార్జి నూతలపాటి బాల తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కొండపల్లిలో ప్రదర్శనలు నిర్వహించారు.

పోరాట నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఇండియా వేదిక అభ్యర్థి బొర్రా కిరణ్, ఆంజనేయులు తదితరులు

కూటమి అభ్యర్థులను ఓడించండి : బొర్రా కిరణ్

ప్రజాశక్తి - మైలవరం : బిజెపి బలపరిచిన కూటమి అభ్యర్థులను ఓడించాలని ఇండియా వేదిక బలపరిచిన మైలవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్రా కిరణ్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం మండలంలోని పోరాట నగర్, కనిమెర్ల తండాలలో సిపిఎం నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అపూర్వ స్వాగతం లభించింది. అవ్వ, తాత, పెద్దమ్మ, పెద్దాయన అంటూ బొర్రా కిరణ్ గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ మేనిఫెస్టోను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మతతత్వ బిజెపిని తరిమికొట్టాలని, రాష్ట్రంలో, దేశంలో ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. మైలవరం నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. సాగు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా, రైతాంగానికి అండగా ఉంటానన్నారు. స్థానికేతరుల వల్ల నియోజకవర్గంలో అభివృద్ధి ఏమీ జరగలేదని వనరులు దోచుకోవడానికి స్థానికేతరులు మైలవరం వచ్చి పోటీ చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మైలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

గ్రీన్ స్కూల్లో ఓపెన్, ఉమెన్ చెస్ ఛాంపియన్‌షిప్ సెలక్షన్స్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఈ నెల 12వ తేదీ ఆదివారం స్థానిక గ్రీన్ స్కూల్లో కృష్ణాజిల్లా ఓపెన్, ఉమెన్ చెస్ చాంపియన్షిప్ సెలక్షన్స్ జరుగుతుందని కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎన్.ఎం.ఫణి కుమార్ తెలిపారు. ఈ టోర్నమెంట్ ఎస్ ఆర్ ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇందులో ఓపెన్‌లో నలుగురిని, బాలికల క్యాటగిరిలో నలుగురిని కృష్ణా జిల్లా తరపున సెలెక్ట్ చేసి ఈ నెల 25, 26, సత్య సాయి జిల్లాలో ఉమెన్ టోర్నమెంట్‌కి పంపనున్నట్లు తెలిపారు. 28, 29వ తేదీల్లో ఎన్టీఆర్ జిల్లాలో ఓపెన్ స్టేట్ టోర్నమెంట్‌కి జరిగే స్టేట్ లెవెల్ టోర్నమెంట్‌కి సెలెక్ట్ చేస్తారని ఆయన అన్నారు. ఈ టోర్నమెంట్ ఆడాలనుకునేవారు తప్పనిసరిగా www.apchess.orgలో మాత్రమే శనివారం సాయంత్రం ఐదు గంటలలోపు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9700775220/ 9247153387 నెంబర్‌లో సంప్రదించొచ్చని తెలిపారు.

వేద విద్యార్థుల పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో పోరంకిలో నిర్వహించబడుతున్న వేద పాఠశాల విద్యార్థులకు ఈనెల 8వ తేదీ బుధవారం నుండి పరీక్షలు ప్రారంభమైనట్లు దుర్గగుడి కార్య నిర్వహణాధికారి కెఎస్ రామారావు తెలిపారు. పోరంకిలో ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం వారి స్మార్త వేద పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న అన్ని సంవత్సరాల వేద విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామరావు వేదపాఠశాలకు విచ్చేసి ప్రశ్న పత్రాలను విద్యార్థులకు అందజేసి పరీక్షలను ప్రారంభించారు. ఈ పరీక్షలకు అగిరిపల్లి వేదపాఠశాలకు చెందిన సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మీ నరసింహశాస్త్రి పరీక్ష అధికారిగా వ్యవహరి స్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారితో వేద పాఠశాల ప్రధానో పాధ్యాయులు, సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్వారీ నీటి గుంటలో పడి ఇద్దరు బాలికలు మృతి

మృతిచెందిన బాలికలు

రాతి క్వారీ

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల శివారు దొనబండ రాతి క్వారీ నీటి గుంటలో ప్రమాదవశాత్తు పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది.. దీనిపై స్థానిక ఎస్సై సుబ్రహ్మణ్యం అందించిన సమాచారం మేరకు మండల పరిధిలోని దొనబండ రాతి క్వారీ రోజువారి పనులు చేసుకునే లీవన్ జానీ, సావిత్రికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడున్నారు. వారిలో లక్ష్మీ జానీ (13) రాధా జానీ (12) ఇద్దరూ బుధవారం ఉదయం దొనబండ రాతి క్వారీలోని నీటి గుంటలో బట్టలు ఉతికేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు అక్కచెల్లెళ్లలో ఒకరు నీటి గుంటలో పడిపోవడంతో ఆమెను కాపాడేందుకు మరొకరు నీటి గుంటలో దిగటంతో లోతు ఎక్కువగా ఉండటంతో ఇద్దరు నీటిలో మునిగి మృతి చెందారు. ఈ ఏడాది లక్ష్మీ జానీ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి పూర్తి చేయగా, రాధా జానీ 8వ తరగతి పూర్తి చేసి వేసవి సెలవులతో ఇంటి వద్ద తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటున్నారు. బట్టలు ఉతికేందుకు వీరితో పాటు బంధువుల పిల్లవాడు చంటి నీ తోడుకి తీసుకుని వెళ్లారు. లక్ష్మీ జానీ రాధా జానీ ఇద్దరు నీటిలో మునిగిపోవడంతో అది గమనించిన చంటి వెంటనే ఇంటికి వెళ్లి సమాచారం అందించడంతో హుటాహుటిన తల్లిదండ్రులు బంధువులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే నీటిలో మునిగిన ఇద్దరు అక్కాచెల్లెళ్ళ ప్రాణాలు విడిచారు. వీరి తల్లిదండ్రులు స్వస్థలం ఒరిస్సా రాష్ట్రం. పొట్టకూటి కోసం 30 సంవత్సరాల క్రితమే దొనబండ ఏరియాకు వచ్చి కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నీటి గుంటలో మునిగిన ఇద్దరు చిన్నారుల మృతదేహాలను బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

227 పోస్టల్ బ్యాలెట్లు వినియోగం

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి ఫెసిలిటేషన్ సెంటర్ అయిన జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం 9గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకున్నారు. దీనికి సంబంధించి ఎన్నికల డ్యూటీ వేసి ఈనెల 4,5,6 మరియు 7 తేదీలలో మిగిలిన 350 మందికి సంబంధించి ఈరోజు పోలింగ్ జరిగింది. ఈ 350 మంది గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాలకు సంబంధించి ఓటర్లుగా ఉన్నారు. బుధవారం 350 మందిలో 227 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 64.85శాతం పోలయ్యింది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య గన్నవరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆధ్వర్యంలో పోలింగ్ ప్రశాంతంగా పారదర్శకంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ పోలింగ్ ను వివిధ రాజకీయ పార్టీల ఎన్నికల ఏజెంట్లు పరిశీలించారు. ఈ పోలింగ్ ను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున ఎన్నికల ఏజెంట్ ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు, టిడిపి తరపున ఎన్నికల ఏజెంటు గూడవల్లి నరసింహారావు, స్వతంత్ర అభ్యర్థి పొట్లూరి శ్రీదేవి తరపున ఎన్నికల ఏజెంట్ బొప్పన హరికృష్ణ తదితరులు పరిశీలించారు. ఈ పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించి ఉంగుటూరు తహశీల్దార్ జె.వి.సుబ్బారావు పర్యవేక్షణలో జరిగింది. సాయంత్రం పోలింగ్ ముగిసిన తరువాత ఈ పోస్టల్ బ్యాలెట్ లను రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మ, ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో సీల్ చేసి భద్రపరిచారు. మొత్తం 2,036 పోస్టల్ బ్యాలెట్లలో గత 5రోజులు కలిపి 1,540 మంది వినియోగించుకోగా మిగిలిన వారు ఈ నెల 9వ తేదీన అనగా రేపు సాయంత్రం 5గంటలలోగా వినియోగించుకునే అవకాశం ఉంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్లు పోలింగ్ ను రేపు సాయంత్రం ఐదు గంటల వరకు పొడిగించినట్లు తెలిపారు. గన్నవరంలో ఓటు ఉండి ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల్లో డ్యూటీ పడిన వారందరికీ ఓటు వేయడానికి అవకాశం ఇచ్చామని ఇంకా వినియోగించుకో ని సిబ్బంది ఎన్నికల డ్యూటీ పడిన పోలీస్ సిబ్బంది రేపు ఓటు హక్కు వినియోగించుకోవచ్చని రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మ తెలిపారు. జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ స్టేషన్లలో కొత్తగా ఈరోజు ఆర్.ఓ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన 3పోలింగ్ స్టేషన్‌లలో జరిగిన పోలింగ్‌లలో టిడిపి తరపున తంగిరాల శ్రీనివాస్, తులిమిల్లి బాలాజి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున తుమ్మల ఉదయ్ పోలింగ్ ఏజెంట్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కె.షఫి కుమార్, జి.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

దుర్గగుడి కళావేదికపై ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రి దుర్గగుడి మహామండపం కళావేదికపై ధర్మపథం కార్యక్రమంలో భాగంగా బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.శ్రీ అమ్మవారి కొండపైన కళావేదికపై విశాఖపట్నంకు చెందిన శ్రీ సాయి నాట్య భారతి అకాడమీకి చెందిన నాట్య కళారత్న భాగవతుల శిరీషారాణి ఆధ్వర్యంలో భరతనాట్య ప్రదర్శనలు నిర్వహించారు. సుమారు 20 మంది కళాకారులు తమ నాట్య ప్రదర్శనలతో అలరించారు. అయిగిరినందిని, తరంగం, జావళి, శివపార్వతులు, తిల్లానా, కౌత్తం, అన్నమయ్య కీర్తనలు, అష్టలక్ష్మి స్తోత్రం వంటి పాటలకు కళాకారిణులు కూచిపూడి ప్రదర్శనలతో ఆహూతులను ఆకట్టుకున్నారు.

అవయవదానంపై అవగాహన పెరగాలి

మాట్లాడుతున్న డాక్టర్ జి. సమరం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అవయవదానంపై ప్రజలు మరింత అవగాహన పెరగాలని రెడ్‌క్రాస్ సోసైటీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జీ సమరం అన్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకరపర్తి భావనారాయణ కళాశాల జాతీయ సేవా పథకం విభాగాల ఆధ్వర్యంలో అవయువదానంపై అవగాహనా కార్యక్రమాన్ని ఆ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హజరైన డాక్టర్ సమరం మాట్లాడుతూ అవయువదానంపై అవగాహన లేకపోవటంతో ప్రపంచ వ్యాపితంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రధానంగా నేత్రదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఒక భారతదేశంలోనే 15 మిలియన్ల అంధులు, 30 మిలియన్ల మంది సరైన కంటిచూపు లేని వారు ఉన్నారన్నారు. మనం మరణించిన తరువాత మన కళ్లను దానం చేయటం ద్వారా ఎంతో మంది అంధులకు చూపు ప్రసాధించిన వారమవుతామని వివరించారు. ఆ విధమైన అవయవదానాన్ని ప్రోత్సాహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షత వహించిన పీవోలు డీ పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు, శాంతిబాబు, కల్మబేగం తదితరులు పాల్గొన్నారు.

సిప్లా ఆధ్వర్యంలో ఆస్తమాపై అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికీ ఆస్తమాపై అవగాహన కల్పించడంతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియచేస్తున్నామని సిప్లా కంపెనీ ప్రతినిధి కె.ఎస్.ఆర్.కుమార్ తెలిపారు. నగరంలోని ఓహోటల్‌లో ఆస్తమాపై అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తమా అనేది ప్రాథమిక స్థాయిలో గుర్తించి తగిన విధంగా చికిత్స తీసుకుంటే ఎటువంటి దుష్ఫలితాలు ఉండవని తెలిపారు. అయితే నిర్లక్ష్యం కారణంగా అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల్లో ఆస్తమా గుర్తించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, చికిత్సా విధానాల గురించి తెలియచేస్తున్నామని తెలిపారు. సిప్లా ఆధ్వర్యంలో ఆస్తమా రోగులకు బ్రీత్ ఫ్రీ చికిత్సా విధానాల గురించి తెలియచేస్తున్నామన్నారు. ప్రయాణ సందర్భంలో ఎటువంటి చికిత్సా విధానాలు, జాగ్రత్తలు పాటించాలో అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు.

ఎపికాన్ కీటకనాసిని ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వ్యవసాయ పంటలకు సంబంధించి తీవ్ర ఇబ్బంది కలిగించే రసం పీల్చు పురుగులు నిర్మూలనకు బిఎఎస్ఎఫ్ నుండి ఎఫికాన్ కీటకనాసిని మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ రీజనల్ ప్రతినిధి కె.ఈశ్వర్ కుమార్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో పురుగు మందుల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కీటకనాశనిని పరిచయం చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా పంట ఉత్పత్తికి, దిగుబడికి రసం పీల్చు పురుగులు 35 శాతం నుండి 40 శాతం ఉంటుందన్నారు. అయితే దీనిని నుండి పంట దిగుబడిని రక్షించుకునేందుకు ఎపికాన్ కీటకనాసిని ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్‌లో పలు కార్యక్రమాలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రథమశ్రేణి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు బుధవారం పుస్తకాలు చదువించటం, చిత్రలేఖనం నేర్పించటం వంటి కార్యక్రమాలను జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సైన్సు ఉపాధ్యాయురాలు భరత కుమారి నిర్వహించారు. రెడ్ క్రాస్ సంస్థ ఎలా ఏర్పడిందో విద్యార్థులకు వివరించి, వేమన శతకము పద్యాలు నేర్పించారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే యువకుడు శాంతా రావ్ విద్యా ర్థులతో సరదా ఆటలు ఆడించారు. సమ్మర్ క్యాంప్ విద్యార్థులలో సృజనాత్మకతను నేర్పు తుందని గ్రంథాలయాధికారి కె.పద్మావతి తెలిపారు.

మృతదేహం వెలికితీత

జగ్గయ్యపేట : మండలంలోని బండిపాలెం గ్రామ శివారు నిర్మానుష అటవీ ప్రాంతంలో సూర్యాపేట జిల్లా యర్కారానికి చెందిన వడ్డే యల్లయ్యను చంపి పెట్రోల్ పోసి తగలబెట్టి గుంతలో పూడ్చిపెట్టిన మృతదేహాన్ని పోలీసులు బుధవారం వెలికితీశారు. హత్య కేసులో సుమారు ఏడుగురు ఉండొచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతదేహంను వెలికి తీయగా యల్లయ్యగా భార్య పిల్లలు గుర్తించారు. మృతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసు అధికారులు పోస్టుమార్టం నిర్వహించారు. కేసు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.